క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగులు అందజేస్తున్న ఎస్పీఎం అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని 84 మంది విద్యార్థులకు మంగళవారం కాగజ్‌నగర్ ఎస్పీఎం (సిర్పూర్ పేపర్‌మిల్) వైస్‌ప్రెసిడెంట్ ఏకే మిశ్రా బ్యాగులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. సాయం అందించిన యాజమాన్యానికి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రత్యేక అధికారి ధర్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగాలు కొనసాగించాలని వినతి

కౌటాల: కంటివెలుగులో విధులు నిర్వహిస్తున్న ఆప్టోమెట్రిస్టులను జిల్లాస్థాయి ఆసుపత్రుల్లో, పీహెచ్‌సీల్లో, బస్తీ దవాఖానాల్లో కొనసాగించాలని కోరుతూ ఆప్టోమెట్రిస్టులు డి.స్నేహ, దేవత, శిరీష, శ్రీనాథ్, సాయి కోరారు. ఈమేరకు మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసి వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు.

‘అన్ని గ్రామాలకు భగీరథ నీరందించాలి’

తిర్యాణి(ఆసిఫాబాద్): మారుమూల గ్రామాలన్నింటికీ మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ సార రమేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తిర్యాణి మండలంలో సగానికి పైగా గ్రామాలకు నేటికీ భగీరథ నీరు సరఫరా కావడం లేదని ఆరోపించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పైప్‌లైన్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. వీలయినంత త్వరగా నీరందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంతో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

కాగజ్‌నగర్‌టౌన్: జిల్లా కేంద్రంలో ఈనెల 6న నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో కాగజ్‌నగర్ కస్తూరిబా బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఇన్‌చార్జి ఎస్‌వో కె.జ్యోతి తెలిపారు. ఈమేరకు సత్తా చాటిన లావణ్య, ఐశ్వర్య, రేణుకను మంగళవారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు.

ఆన్‌లైన్‌లో ఇంటర్ హాల్‌టికెట్లు



శ్రీధర్ సుమన్

ఆసిఫాబాద్‌రూరల్: ఇంటర్మీడియెట్ విద్యార్థుల వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు డీఐఈవో శ్రీధర్ సుమన్ మంగళవారం తెలిపారు. హాల్‌టికెట్లలో తప్పులుంటే విద్యార్థులు నిబంధనల ప్రకారం సరిచేసుకోవాలని సూచించారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 1 వరకు వార్షిక పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్	
కుమురంభీం	: ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
కాగజ్‌నగర్	
వెంకటరమణ	: ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు

- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	80
దోసకాయ	40
చామగడ్డ	80
వంకాయ	40
బీరకాయ	40
కాకరకాయ	50
బెండకాయ	100
అలసంద	40
దొండకాయ	60
పచ్చిమిర్చి	50
పాలకూర	60
సొరకాయ	60
చిక్కుడు కాయ	30
గోబి(పూల్)	40
క్యాబేజ	40

-ఆసిఫాబాద్‌అర్బన్

కలర్‌ఫుల్ జోష్!



కౌటాల: గుండాయిపేటలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

ఆసిఫాబాద్‌రూరల్: హోలీ పండుగ వేడుకలను జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకలు నిర్వహించారు.

వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు..

హోలీ వేడుకల్లో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ హేమంత్ బోర్కడేను కలిసి మీడియా ప్రతినిధులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, డీఎస్పీ శ్రీనివాస్ రావు తమ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, మారుతి, ప్రణయ్, నాగరాజ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ మండలంలో..

ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు.

కెరమెరిలో..

కెరమెరి: హోలీ పండుగ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు ఝరి, సాకడ, సాంగ్వి, మోడి, గోయేగాం, కొఠారి, రింగన్‌ఘాట్, నిషాని, సావర్‌ఖెడా, అనార్‌పల్లి తదితర గ్రామాల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలు, పురుషులు రంగులు చల్లుకున్నారు. బ్యాండు భాజాలతో యువకులు వీధుల్లో ఊరేగింపు తీశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు జరిపారు.



కెరమెరి: హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

దహెగాంలో..

దహెగాం: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే చిన్నాపెద్దా వీధుల్లో తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. యువకులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన: మండలంలో మంగళవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోనాపూర్, గోండుగూడ గ్రామాల్లో ఆదివాసీలు సాంప్రదాయ పూజలు నిర్వహించి హోలీ జరుపుకున్నారు. మండల కేంద్రంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, గోలేటి టౌన్‌షిప్‌లో బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్, ఎస్సై భూమేష్, ఎస్‌వోటూజీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, సేవా అధ్యక్షురాలు స్వరూపారాణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ లక్ష్మణరావు, విమలేష్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

సిర్పూర్(టి)లో..

సిర్పూర్(టి): మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రజలు హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని యువకులు, చిన్నారులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్‌పేట్: మండలంలోని ప్రజలు మంగళవారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలను పట్టణవాసులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా వార్డుల్లో ఉదయం నుంచే పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను స్థానిక సంతోష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘం నాయకుడు శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కోనప్ప నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

తిర్యాణిలో..

తిర్యాణి: హోలీ పండుగ పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

కౌటాలలో..

కౌటాల: మండలవాసులు మంగళవారం హోలీ పండును ఘనంగా జరుపుకున్నారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు, చిన్నారులు, కళాకారులు ప్రత్యేక హోలీ పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి ధాన్యం, డబ్బులు సేకరించారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున గ్రామ పొలిమేరల్లో కామదహన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



దహెగాం: హోలీ వేడుకల్లో యువకులు



కెరమెరి: పోలీస్‌స్టేషన్‌లో హోలీ సంబురాలు



రెబ్బెన: గోలేటిలో యువకుల హోలీ సంబురాలు



రెబ్బెన: జీఎం దేవేందర్‌కు రంగులు పూస్తున్న కార్మిక సంఘ నాయకులు



ఆసిఫాబాద్‌రూరల్: మోతుగూడలో హోలీ ఆడుతున్న చిన్నారులు



రెబ్బెన: మండల కేంద్రంలో రంగులు రుద్దుకుంటున్న మహిళలు



తిర్యాణి: వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు



కాగజ్‌నగర్‌టౌన్: హోలీ సంబరాల్లో వ్యాపారులు



కాగజ్‌నగర్‌టౌన్: కోనప్పతో ఉపాధ్యాయులు



బెజ్జూర్: హోలీ వేడుకల్లో యువకులు



సిర్పూర్(టి): హోలీ వేడుకల్లో యువకులు



ఆసిఫాబాద్‌రూరల్: జర్నలిస్టులతో కలెక్టర్ హేమంత్ బోర్కడే



పెంచికల్‌పేట్: ఎల్కపల్లిలో హోలీ ఆడుతున్న చిన్నారులు



ఆసిఫాబాద్‌రూరల్: వేడుకల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి జాతర

రెబ్బెన: మండలంలోని రాళ్లపేటలో గల పురాతన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం హోలీ పర్వదినాన ఆలయంలో స్వామి వారి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జాతర సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అజ్మీర మురళీధర్, ప్రేందాస్ పాల్గొన్నారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

కోడి పందేలపై పోలీసుల దాడులు

కౌటాల: మండలంలోని కన్నెపల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్న కోడి పందేలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు కోడి పందేలపై దాడులు చేసినట్లు తెలిపారు. దాడుల్లో రెండు కోళ్లు, రూ.5 వేలు నగదు పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దాడుల్లో మొత్తం ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆడబిడ్డ పుడితే ఉచిత వైద్యం

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గల షణ్ముఖ ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం ఆడబిడ్డ పుడితే ఉచిత వైద్యం అందిస్తోంది. ఇప్పటివరకు ముగ్గురు మహిళలు ఆడపిల్లలకు జన్మనివ్వగా, వారికి ఉచితంగా వైద్యం అందించారు.

నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి



స్టడీసర్కిల్ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు

తిర్యాణి: అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మంగళవారం మండలంలోని గిన్నెదరి గ్రామంలో చేపడుతున్న ఆసుపత్రి ఆదనపు గదుల నిర్మాణం, స్టడీసర్కిల్ భవన నిర్మాణ పనులతో పాటు పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందన్నారు. ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, సర్పంచ్ కుర్సెంగ బాదిరావు తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రహరీ నిర్మించరూ..!



కౌటాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ కూలిపోవడంతో పశువులు, పందుల బెడదతో మండలవాసులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్ల క్రితం గోడ కూలిపోగా ఇప్పటివరకు కొత్త ప్రహరీ నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టలేదు. వెంటనే అధికారులు ప్రహరీ నిర్మించాలని మండలవాసులు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: నస్రుల్లాఖాన్, ఎంపీడీవో
సెల్ నంబర్: 9490034949

పెట్రోల్, డీజిల్ వచ్చిందోచ్!

కెరమెరి: మండల కేంద్రంలోని బంక్‌లో పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేక ఇబ్బందులు పడ్డ వినియోగదారులకు ఉపశమనం లభించింది. టీడీడీఏ, జీసీసీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంక్‌లో మంగళవారం ఇంధనం అందుబాటులోకి వచ్చింది. సుమారు 17రోజులు ఇంధనం లేక బ్లాక్‌లో అధిక ధరలకు కొంటూ వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



వాహనం నుంచి బంక్‌లోకి పెట్రోల్ నింపుతున్న సిబ్బంది